విధుల్లో వైద్య సిబ్బందికి రక్షణ ఇవ్వాలి



ఇటీవల కోల్‌కతా ట్రైనీ డాక్టరుకు జరిగిన విషాద ఘటన తలుచుకుంటే భయమేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇక నుంచి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టాలి. ఇలాంటి ఘటనలు జరగక ముందే ప్రతి వైద్యశాలలో ప్రభుత్వాలు వైద్యాధికారులకు, సిబ్బందికి రక్షణ ఏర్పాటు చేయటం అవసరం.

–డాక్టర్ డి.పూజితలక్ష్మి, చిన్నపిల్లల వైద్యనిపుణురాలు, సీహెచ్‌సీ, కొల్లిపర



నిర్భయంగా విధులు నిర్వహించేలా



వివిధ గ్రామాల నుంచి ఆరోగ్య సమస్యలతో వైద్యశాలకు వచ్చే వారి వెంట వచ్చే సహాయకులు, మద్యపానం చేసి వచ్చిన సమయాల్లో అనుచితంగా ప్రవర్తించి వైద్యులను, సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తుంటారు.ఆ సమయంలో వారిని ఎదుర్కోవటం కష్టం. అటువంటి వారిని కట్టడి చేయాలి. లేకుంటే నిర్భయంగా విధులు నిర్వహించలేము. ప్రధానంగా రాత్రి సమయంలో ఈ పరిస్థితుల వల్ల ఆందోళనకు గురువుతున్నాం. ఈ సమస్య నిత్యం ఉంటుంది. ప్రతి రోజు పదుల సంఖ్యలో ఆరోగ్య సమస్యలతో వస్తారు. ఒక్కొక్కరి ప్రవర్తన ఒక్కోలా ఉంటుంది. రాత్రి సమయంలో భద్రత అవసరం.

–కె.సుజాత, హెడ్‌నర్స్, సీహెచ్‌సీ, కొల్లిపర

క్లుప్తంగా

మదర్ థెరిసా సేవలు అపారం



తెనాలి: పట్టణ దైవజనుల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బోసురోడ్డులోని కార్యాలయంలో మదర్ థెరిసా జయంతిని నిర్వహించారు. మదర్ థెరిసా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కుష్ఠు రోగులతో సహా దీనజనులకు ఆమె చేసిన సేవలు అపారమైనవని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా నగరి దైవజనుడు, చిన్నపిల్లలు, వృద్ధులు, అనాథలకు ఆహార వసతి సదుపాయాలను కల్పిస్తున్న సంఘ సేవకుడు జి.ప్యారడైజ్‌ను ఘనంగా సత్కరించారు. బిషప్ జె.ప్రభుదాస్ బ్రదర్ ఆనందన్న, రెవరెండ్ పి.శామ్యూల్, పాస్టర్ సీహెచ్ ఎబినేజర్, పాస్టర్ జి.దానియేలురాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదుపై అవగాహన



తెనాలిరూరల్: మండల గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు పూర్తిస్థాయిలో జరిగేలా చూడాలని ఆ పార్టీ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రముఖ్ పాండురంగ విఠల్ అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్న నేపథ్యంలో నమోదు ప్రక్రియ గురించి కార్యకర్తలు, నాయకులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని అంగలకుదురులో ఏర్పాటు చేశారు. విఠల్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వం, పరిపాలనపై దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు చొరవ చూపుతారన్నారు. అధిష్ఠానం సూచన మేరకు నూరు శాతం సభ్యత్వ నమోదు పూర్తి చేయాలన్నారు. తెనాలి రూరల్ మండల సభ్యత్వ ప్రముఖ్ పాటిబండ్ల రామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు కడియాల నందకిషోర్, తెనాలి అసెంబ్లీ కన్వీనర్ కఠారి వాసుదేవనాయుడు, జిల్లా అధికార ప్రతినిధి తమిరిశ అనంతాచార్యులు, 18 గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధం



తెనాలిరూరల్: అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని అంగలకుదురు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బాణావత్ సీత వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అయి మంటలు వ్యాపించాయి. మంటల కారణంగా పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. సీత కుటుంబం కట్టుబట్టలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ ఘటనా స్థలానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారికి బియ్యం, నిత్యావసరాలు, రూ.ఐదు వేల నగదు అందించారు. ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ఏకలవ్యుడు స్ఫూర్తి ప్రదాత



తాడేపల్లిరూరల్ : గురువు లేకపోయినా విలువిద్యలో రాణించిన ఏకలవ్యుడు స్ఫూర్తి ప్రదాత అని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషా అన్నారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న ఏకలవ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి 23 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం గిరిజన నాయకులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కమిషనర్ ఏకలవ్య, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల, మంచి సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమన్నారు. ద్రోణాచార్యుల వద్ద నిరాకరింపబడ్డ ఏకలవ్యుడు పట్టు వదలకుండా ధనుర్విద్యను.. ద్రోణాచార్యుడి ప్రతిమను నెలకొల్పి సాధనతో సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టా వెంకటేశ్వర్లు, బాబు, నాగేశ్వరరావు, రాఘవులు, కన్నారావు, శివశంకరరావు, సుబ్బారావు, కళ్యాణ్, సాంబయ్య, కళ్యాణ్, ప్రసాద్, శ్రీను, జోజి, రజనీకాంత్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

పట్నంబజారు: గంజాయి నిల్వలు కలిగి ఉండి, విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. అరండల్‌పేట పోలీసులు తెలిపిన వివరాలు.. వసంతరాయపురానికి చెందిన మైనంపాటి వెంకటేశ్వర్లు, వెంకటశివరామకృష్ణ గంజాయి విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం అర్ధరాత్రి దాడిచేశారు. వసంతరాయపురంలోని వారి నివాసాల్లో రెండు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

తెనాలి: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం పట్టణ, పరిసర గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా శ్రీకృష్ణ మందిరాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఆయా మందిరాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో జన్మాష్టమి వేడుకలను జరుపుకున్నారు. అన్నదానం చేశారు. కొన్నిచోట్ల ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాజకీయ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొన్ని శ్రీకృష్ణుడిని సందర్శించి, ప్రజలకు జన్మాష్టమి శుభాకాంక్షలను తెలియజేశారు.

● పట్టణ నాజరుపేటలోని టంకశాల వారి వీధిలోని ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మూడు రోజులు జరుపుతున్న విషయం తెలిసిందే. రెండో రోజైన సోమవారం తెల్లవారుజాము నుంచి పూజలు చేశారు. గురు పూజ, శ్రీకృష్ణ లీలా ప్రవచనం అనంతరం మందిరం నిర్వాహకుడు సింహ గౌరదాస్ స్వామికి కలశాభిషేకం చేశారు. అంచే వెంకట్రావు, కిక్కూరి శ్రీనివాసరెడ్డి, పురప్రముఖులు, భక్తులచే అభిషేకం చేయించారు. మహా శంఖాభిషేకాన్ని రాత్రి 12 గంటలకు చేస్తున్నట్టు తెలిపారు. సాయంత్రం రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను భక్తులు తిలకించారు. గోపీనాథ్ దాస్, జనార్దన్ దాస్ పర్యవేక్షించారు.

● స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీకృష్ణుడి గుడి వద్ద గోపాలకృష్ణ మందిర కమిటీ ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలు అట్టహాసంగా చేశారు. డాక్టర్ తాడిబోయిన అఖిలేష్ యాదవ్, డాక్టర్ తాడిబోయిన అవినాష్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సాయంత్రం మందిరాన్ని సందర్శించి, పూజలు చేశారు. ఉత్సవ నిర్వాహకులు ఆయన్ను సత్కరించారు. అంతకు ముందు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు స్వామి వారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు మేడిబోయిన గంగాయాదవ్, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు బచ్చనబోయిన శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

● స్థానిక పినపాడు శివారు ద్వారకా నగర్ వద్ద గల రుక్మిణీ సమేత శ్రీకృష్ణ మందిరంలో జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, రుక్మిణీదేవికి ప్రత్యేక అలంకరణలు చేశారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. మందిర కమిటీ పర్యవేక్షించింది. ఎ.వెంకట ప్రసాద్, అక్కి శివశంకరరావు, సీహెచ్ శివరామకృష్ణయ్య, ఎ.నారాయణ రెడ్డి, నల్లగొర్ల నాగేశ్వరరావు, పెరుగు స్వాములు, కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య, ఎ.ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.



ఇస్కాన్ మందిరంలో పూజలు

● రెండు గేట్ల మధ్య శ్రీకృష్ణ మందిరంలో కృష్ణాష్టమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మారీసుపేట రేపల్లె గేటు వద్ద గల శ్రీకృష్ణ మందిరంలో వేడుకలను జరిపారు. పినపడులోని చెరువు వద్ద చిన్నికృష్ణ యూత్ ఆధ్వర్యంలో జన్మాష్టమిని జరిపారు. బీజేపీ గుంటూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మైలా హరికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు. చిన్నికృష్ణ యూత్ సభ్యులు వెంకయ్య బాబు, శ్రీనివాసరావు , నాగేశ్వరరావు, వీరజనేయులు, అంకమ్మరావు, గోపీనాథ్, సాదిక్, తిరుపతిరావు, రామకృష్ణ, ప్రసన్న పాల్గొన్నారు.

● రవీంద్రనాథ్ నగర్ నాల్గవ లైనులో సాంఘిక సంక్షేమ వసతి గృహాల సమీపంలోని శ్రీకృష్ణ మందిరంలో ఉత్సవాలు వేడుకగా జరిగాయి. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. తాడిబోయిన నగేష్ బాబు, చందు నాగేశ్వరరావు, శివకృష్ణ, తోట వాసు, దర్శి సీతారామయ్య, మైలా సుధీర్, తాడిబోయిన చిన్న, చందు వెంకటేశ్వరరావు, చందు సాయి పాల్గొన్నారు.

● గంగానమ్మపేటలోని శ్రీకృష్ణ మందిరం వద్ద జన్మాష్టమిని వైభవంగా నిర్వహించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. సమాధి బాలకృష్ణ, సమాధి మహేష్, అయ్యప్ప, శివకృష్ణ, శివ, గోపి, బిల్లా, చిక్కాల వెంకటేశ్వరరావు, తోట ఏసు, బట్టా గోపి తదితరులు పాల్గొన్నారు.

● బుర్రిపాలెం రోడ్డులోని గోశాల సమీపంలోని శ్రీకృష్ణ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

● గాంధీనగర్‌లోని శ్రీకుసుమ హరనాథ మందిరంలో జన్మాష్టమి పూజలు కనుల విందుగా చేశారు. వేద పండితులచే అభిషేకాలు, పూజలను జరిపించారు. భజన భక్త బృందం భక్తి కీర్తనలను ఆలపించింది. ఎస్‌వీ యోగా కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య, పెరవలి వంశీకృష్ణ, ఎ.చంద్రమౌళి, రాజేశ్వరి, నాగ అర్చన, శారద చలపతి, మాధవి, దుర్గా మల్లేశ్వరి, పుష్పలత, అనూష, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సభ్యులు సుజాత మోహనరావు పర్యవేక్షించారు.

జన్మాష్టమి వేడుకల్లో భాగంగా శ్రీకృష్ణుడి విగ్రహానికి పట్టణ బాలాజీరావుపేట నుంచి రూరల్ మండలం కఠెవరం వరకు పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కఠెవరం కృష్ణ మందిరం ఆధ్వర్యంలో ఈ వేడుకను నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి



కృష్ణుడి వేషంలో ఆకట్టుకున్న చిన్నారి పాప

కొల్లిపర: మండలంలోని పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో సోమవారం జరుపుకున్నారు. దేవాలయాలలో సహపంక్తి భోజనాలు చేశారు. పలు చోట్ల పిల్లలను బాలకృష్ణునిగా, గోపికలుగా ముస్తాబు చేశారు. పలు దేవాలయాల్లో శ్రీకృష్ణుని లీలలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తూములూరు గ్రామంలో యాదవులు శ్రీకృష్ణుడి విగ్రహాలను మండపాల్లో కొలువు దీర్చారు. సాయంత్రం పలు చోట్ల ఉట్టి కొట్టేందుకు పలువురు పోటీ పడ్డారు. చిన్నారులతో సెల్ఫీలు తీసుకునేందుకు పలువురు ఆసక్తి కనబరిచారు.

రూరల్ మండలంలో...

రూరల్ మండలంలోని గుడివాడ గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌కు గ్రామస్తులు, ఉత్సవ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఊరేగింపుగా కృష్ణ మందిరం వద్దకు తోడ్కొని వెళ్లారు. మందిరంలోని పూజల్లో శివకుమార్ పాల్గొన్నారు. అనంతరం ఉట్టి కొట్టే సంప్రదాయాన్ని ప్రారంభించారు. ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలను తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ రూరల్ మండల అధ్యక్షుడు చెన్నుబోయిన శ్రీనివాసరావు, చెన్నుబోయిన గోపి, దేశబోయిన ధరణీకృష్ణ, దేశబోయిన గోపిరాజు, దేశబోయిన గోపి, చెన్నుబోయిన వెంగళరావు, దేశబోయిన కిట్టు, చెన్నుబోయిన వెంకట్రావు, బ్రహ్మం, రాజేష్, బురదగుంట రమేష్, మాతయ్య పాల్గొన్నారు.



రైల్వేస్టేషను రోడ్డులోని శ్రీకృష్ణ మందిరం వద్ద మాజీ ఎమ్మెల్యే శివకుమార్



శ్రీకృష్ణ మందిరంలో మాజీ మంత్రి ఆలపాటి రాజా



రూరల్ మండలం గుడివాడలో ఉట్టి కొట్టడాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శివకుమార్



ఆర్‌ఆర్ నగర్‌లోని శ్రీకృష్ణ మందిరంలో పూజలు



కఠెవరంలోని కృష్ణ మందిరం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి ఊరేగింపు



పినపాడు శివారు ద్వారకా నగర్‌లో జన్మాష్టమి పూజల్లో భక్తులు

యోగా శిక్షకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

మున్నంగి(కొల్లిపర): యోగాలో పీజీ, డిగ్రీ లేదా డిప్లమా చేసి అనుభవం కలిగిన అభ్యర్థులు యోగా శిక్షకులుగా పనిచేయుటకు ఆసక్తి కలిగిన స్త్రీ, పురుషులు దరఖాస్తు చేసుకోవాలని మున్నంగి ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి.సాయి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మున్నంగి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్–ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో యోగా శిక్షకుల అవసరం ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శిక్షకుల నియామకానికి అర్హత ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుచున్నట్లు తెలిపారు. అర్హత పొందిన వారు ఒక నెలలో స్త్రీ యోగా శిక్షకులు 20 గంటలు, పురుష యోగా శిక్షకులు 32 గంటలు శిక్షణ తరగతులను నిర్వహించ వలసి ఉంటుందని అన్నారు. ప్రతి గంటలకు రూ.250 చొప్పున గౌరవ వేతనం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరముల కొరకు 9391399194 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

'కేఎల్‌యూ' ఉచిత వైద్య శిబిరం



తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో సోమవారం యూనివర్సిటీ దత్తత గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి. చక్రవర్తి మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో విజయవాడ మిత్రా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, అమరావతి నేత్ర వైద్యశాల, వెంకట రమణ దంత వైద్యశాల వైద్యులు ఉచితంగా రక్తపోటు, మధుమేహం, ఈసీజీ, నేత్ర, దంత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.సుప్రియ మాట్లాడుతూ.. దోమ తెరలను వాడాలని, శుభ్రమైన నీరు, పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. మూడు రోజుల కంటే ఎక్కువగా జ్వరం ఉంటే సమీప ప్రభుత్వ వైద్యులను సంప్రదించాలన్నారు. వైద్య శిబిరం నిర్వహణకు సహకారం అందించిన వడ్డేశ్వరం గ్రామ పెద్ద కత్తిక మల్లికార్జునరావుకు ధన్యవాదాలు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న వారిని వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం కో–ఆర్డినేటర్ పి. శ్రీకాంత్ రెడ్డి అభినందించారు.

ముమ్మరంగా మినుము కోతలు



తాడికొండ: మినుము సాగు చేసిన రైతులు.. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో హార్వెస్టర్‌తో పంట కోత మొదలు పెట్టారు. ఎకరాకు గతంలో రూ.1,800 నుంచి రూ.2వేల వరకు వరకు ఉండే యంత్రం అద్దె ఇప్పుడు గంటకు రూ.2,500గా ఉంది. వర్షం పడితే పంట ఇంటికి చేరడం కష్టతరమయ్యే పరిస్థితి ఉన్న నేపథ్యంలో రైతులు హార్వెస్టర్ యంత్రాలను ఆశ్రయించి, త్వరితగతిన పంట ఉత్పత్తులు ఇంటికి చేర్చుకుంటున్నారు. తాడికొండ మండల పరిధిలో దాదాపు 15 యంత్రాలు కోత, నూర్పిడి చేస్తున్నాయి. దీనికి తోడు మినుము క్వింటా రూ.8,600 వరకు నాణ్యతను బట్టి బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేస్తున్నారు. సగటున ఎకరాకు 3 నుంచి 4 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుండటంతో.. లాభాలు లేకున్నా పెట్టుబడి, ఖర్చులకు ఇబ్బంది లేకుండా వస్తుందని రైతులు చెబుతున్నారు.

30న సీతారామ మందిర ప్రతిష్టా మహోత్సవం

తూములూరు(కొల్లిపర): మండల పరిధిలోని తూములూరు గ్రామం అయోధ్యనగర్, ఎస్టీ కాలనీలో ఈ నెల 30న ఉదయం 11.02 గంటలకు సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి వార్ల నూతన బింబ ప్రతిష్టా మహోత్సవం జ్యోతిష–వాస్తు పండితులు నారాయణం రాజ గోపాలాచార్యులు చేతులమీదుగా వేద మంత్రాల నడుమ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు సోమవారం మాట్లాడుతూ ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా 28న ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు మంగళవాద్యం, ప్రార్థన, ఆచార్యవరణం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మేధిని పూజ, అంకురార్పణ, కలశ స్థాపన, 29న ఉదయం 7 గంటల నుంచి మంగళవాద్యం, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, సంకల్పం, అగ్ని స్థాపన, కలశారాధన, ఉక్త హోమం, అక్షిమోచనం, పంచగవ్య, క్షీర, జలాధివాసాలు, సాయంత్రం 4 గంటలకు గ్రామోత్సవం, 7 గంటలకు మంగళవాద్యం, సంకల్పం, అగ్ని ప్రణయనం, సర్వదైవత్యం, శయనాధివాసం నిర్వహిస్తారన్నారు. మూడవ రోజు 30న ఉదయం 7 గంటలకు మంగళవాద్యం, సంకల్పం, అగ్నిప్రణయనం, పుణ్యాహవచనం, కలశారాధన, విశేష హోమాలు, 11.02 గంటలకు స్వామి వారి ప్రతిష్ట అనంతరం శాంతి కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాపూరి పున్నయ్య, రాపూరి వెంకటేశ్వర్లు, రెడ్డి వెంకటప్పారెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శిఖర ప్రతిష్టా మహోత్సవాలు ప్రారంభం

తెనాలి: తెనాలిలో ప్రసిద్ధి చెందిన శ్రీలక్ష్మి పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వారి వైకుంఠపురం దేవస్థానంలో కళాన్యాస పూర్వక శిఖర ప్రతిష్టా మహాసంప్రోక్షణ ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులు జరగనున్న వేడుకల్లో భాగంగా తొలి రోజు విశేష పూజలు చేశారు. ఉదయం నుంచి భగవత్ ప్రార్థన, విష్వక్సేనారాధన, పుణ్యాహవచన, అగ్నిప్రతిష్టాపన, అకల్మష హోమం చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్ల గర్భాలయాలు, జీవధ్వజం, నూతన శిఖరాలు, నూతన ఉత్సవ విగ్రహాలకు, ప్రసన్నాంజనేయస్వామి శిలా విగ్రహానికి వాస్తు హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం స్వామివార్ల కళాపకర్షణ, నివేదన, నీరాజన, ఆశీర్వచనం, తీర్థ ప్రసాదగోష్ఠి, తీర్థప్రసాద వితరణ చేశారు. మూడో రోజైన 28వ తేదీ నుంచి స్వామి, అమ్మవార్ల గర్భాలయాల్లో స్వామి, అమ్మవార్లకు పూజా కైంకర్యాలు యథావిధిగా కొనసాగనున్నాయి. దర్శనానికి భక్తులను అనుమతించనున్నారు. ఉత్సవాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కుంభం సాయిబాబు, ధర్మకర్తల మండలి సభ్యులు కురగంటి సునీత–రవిశంకర్, బొద్దులూరి సరస్వతి–నాగేశ్వరరావు, ముంతా ప్రసాద్, దేవరకొండ వెంకటరమణ–శంకరరావు, ఎక్స్ అఫీషియో సభ్యుడు అళహరి రవికుమార్ పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.తిమ్మానాయుడు పర్యవేక్షించారు.



ప్రతిష్టా మహోత్సవంలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

వినాయక మండపాలకు నిబంధనలు తప్పనిసరి

డీఎస్పీ జనార్ధనరావు



తెనాలిరూరల్: వినాయక చవితి పండగ సందర్భంగా పందిళ్లు/మండపాలు ఏర్పాటు చేసుకోదలచిన వారు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని డీఎస్పీ బి.జనార్ధనరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంటపాలు ఏర్పాటు చేసే వారికి నియమ నిబంధనలు ఉన్నాయని, వాటిని కచ్చితంగా పాటించాల్సిందేనన్నారు.

వినాయక చవితి పందిళ్లు/మంటపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఐదుగురు, అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

● ప్రైవేట్/ ప్రభుత్వ స్థలాల్లో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే వారు ప్రైవేట్ స్థలమైతే యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ/మున్సిపాలిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖల అనుమతి తీసుకొని మంటపాల వద్ద ఇసుక, నీళ్లను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు.

● విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గంతో పాటు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు.

● ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే సౌండ్ బాక్స్‌లను ఉపయోగించాలని, భద్రత కోసం రాత్రి సమయాల్లో మంటపాల వద్ద ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు కాపలా ఉండాలన్నారు.

● రోడ్డుపైన వినాయక విగ్రహాలు పెట్టకూడదని, బ్యానర్లు, ఫ్లెక్సీలు ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా ఉంచకూడదని చెప్పారు. ఊరేగింపు సమయంలో బాణసంచా కాల్చకూడదని, అనుచిత, అసభ్య నాట్య ప్రదర్శనలు ఏర్పాటు చేయకూడదన్నారు. నిర్దేశించిన నిమజ్జన మార్గంలోనే వెళ్లాలని, శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండగను జరుపుకోవాలని డీఎస్పీ సూచించారు.

భక్తిశ్రద్ధలతో చండీ హోమం



నగరంపాలెం: కృష్ణాష్టమి సందర్భంగా బృందావన్‌గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో విశ్వ శాంతిని కాంక్షిస్తూ చండీహోమాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భారతీ., ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మేకా దేవేంద్ర కుటుంబ సభ్యులతో తొమ్మిది మంది వేద పండితుల నిర్వహణలో గణపతికి, శివ లింగానికి, నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, లక్ష్మీగణపతి, చండీ, రుద్రహోమాలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సిహెచ్.మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.